స్వాగత ఫ్లెక్సీలు చించి వారిపై
చర్యలు తీసుకోవాలి: రంగా నరసింహ గుప్తా

విశ్వంభర, ఎల్బీనగర్ : స్వాగతం ఫ్లెక్సీలు చించి వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని చైతన్యపురి తాజా మాజీ కార్పొరేటర్ రంగా నరసింహ గుప్త చైతన్యపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ .. ప్రధాని నరేంద్ర మోడీ మే 10 తేదీన హైద్రాబాద్ వస్తున్న సందర్భంగా వ చైతన్యపురి మెయిన్ రోడ్, చైతన్యపురి డివిజన్ లోని దుర్గానగర్ , హనుమాన్ నగర్ ప్రాంతాలలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు నరేంద్ర మోడీ రాక కోసం ఏర్పాటు చేసిన స్వాగత ఫ్లెక్సీలు కొందరు దుర్మార్గులు చించి వేసినారు. చైతన్యపురి పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది . వారిపై కఠినంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలసిందిగా పోలీస్ వారిని కోరడం జరిగింది అని అన్నారు. కంప్లైంట్ ఇచ్చిన వారిలో బీజేపీ నాయకులు రుద్రారపు శంకర్ , రాజేష్ , వెంకట రమణ , ఉపేందర్ అన్న , కొల్లూరు నవీన్ , రాజు మొదలగు వారు పాల్గొన్నారు.

మే 11న జాబ్ మేళా

విశ్వంభర, సరూర్ నగర్ : ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రంగారెడ్డి జిల్లాలో మే 11న సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో తెలంగాణ నిరుద్యోగ యువతీ ,యువకులకు" జాబ్ మేళా" నిర్వహిస్తున్నట్లు ఈ అవకాశాన్ని జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని సరూర్నగర్ తహసిల్దార్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, డిప్లొమా, గ్రాడ్యుయేట్స్, పోస్టు గ్రాడ్యుయేట్స్, ఫ్రెషర్స్, ఎక్స్పీరియన్స్ అర్హులని తెలిపారు. 23

బిజెపి ప్రభంజనంతో విజయోత్సవ సంబరాలు

విశ్వంభర, చండూర్ : దేశంలోని ఐదు రాష్ట్రాలలో వెలువడిన ఎన్నికల ఫలితాలలో పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరి మూడు రాష్ట్రాలలో స్పష్టమైన మెజారిటీతో భారతీయ జనతా పార్టీ ప్రభంజనం సృష్టించడంతో బిజెపి చండూరు మండల మున్సిపల్ పార్టీ నాయకులు మెయిన్ సెంటర్ లో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మోదీ జీ, అమిత్ షా ల నాయకత్వంలో దేశమంతా కాషాయమయం అవుతుందని, రానున్న ఎన్నికల్లో మిగిలిన రాష్ట్రాలతో పాటుగా తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపి ని ఆదరించి ఓట్లేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ముక్త్ భారత్ లక్ష్యంగా బిజెపి విజయాలను నమోదు చేస్తుందని, తెలంగాణ లో అధికారమే లక్ష్యంగా బిజెపి దేశనాయకత్వం అడుగులేయబోతుందని, ఈ విజయసంకల్పంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, జిల్లా నాయకులు భూతరాజు శ్రీహరి, అన్నెపర్తి యాదగిరి, ఏనుగు వెంకట్ రెడ్డి, బోడ ఆంజనేయులు, రావిరాల శ్రీను, కాసాల వెంకట్ రెడ్డి, పేర్ల గణేష్, పార్టీ ప్రధాన కార్యదర్శులు సోమ శంకర్, భూతరాజు స్వామి, సీనియర్ నాయకులు చిలుకూరి అశోక్, తిరందాసు శ్రీను, కోమటి ఓంకారం, ఆంజనేయులు, మన్నెం ప్రవీణ్, మాదగోని నాగార్జున, తడకమళ్ళ శ్రీధర్, చెనగాని శేఖర్, తోకల రవీందర్, పులకరం నాగరాజు, నరాల ఆంజనేయులు, చెనగాని వినోద్, కర్నాటి రవి తదితరులు పాల్గొన్నారు.

విశ్వంభర, చండూర్ : దేశంలోని ఐదు రాష్ట్రాలలో వెలువడిన ఎన్నికల ఫలితాలలో పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరి మూడు రాష్ట్రాలలో స్పష్టమైన మెజారిటీతో భారతీయ జనతా పార్టీ ప్రభంజనం సృష్టించడంతో బిజెపి చండూరు మండల మున్సిపల్ పార్టీ నాయకులు మెయిన్ సెంటర్ లో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మోదీ జీ, అమిత్ షా ల నాయకత్వంలో దేశమంతా కాషాయమయం అవుతుందని, రానున్న ఎన్నికల్లో మిగిలిన రాష్ట్రాలతో పాటుగా తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపి ని ఆదరించి ఓట్లేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ముక్త్ భారత్ లక్ష్యంగా బిజెపి విజయాలను నమోదు చేస్తుందని, తెలంగాణ లో అధికారమే లక్ష్యంగా బిజెపి దేశనాయకత్వం అడుగులేయబోతుందని, ఈ విజయసంకల్పంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, జిల్లా నాయకులు భూతరాజు శ్రీహరి, అన్నెపర్తి యాదగిరి, ఏనుగు వెంకట్ రెడ్డి, బోడ ఆంజనేయులు, రావిరాల శ్రీను, కాసాల వెంకట్ రెడ్డి, పేర్ల గణేష్, పార్టీ ప్రధాన కార్యదర్శులు సోమ శంకర్, భూతరాజు స్వామి, సీనియర్ నాయకులు చిలుకూరి అశోక్, తిరందాసు శ్రీను, కోమటి ఓంకారం, ఆంజనేయులు, మన్నెం ప్రవీణ్, మాదగోని నాగార్జున, తడకమళ్ళ శ్రీధర్, చెనగాని శేఖర్, తోకల రవీందర్, పులకరం నాగరాజు, నరాల ఆంజనేయులు, చెనగాని వినోద్, కర్నాటి రవి తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు.. రెన్యువల్ సీఎం: కేటీఆర్

విశ్వంభర, వరంగల్: రైతు డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ నయవంచనకు పాల్పడిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు వరంగల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సంగ్రామ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ''60 ఏళ్ల పాటు రైతుల రక్తం తాగిన పార్టీ కాంగ్రెస్. రైతు డిక్లరేషన్లో రైతులకు కాంగ్రెస్ నేతలు 34 హామీలు ఇచ్చారు. వాటిని నమ్మి వారు కాంగ్రెస్కు ఓటు వేశారు. అయితే.. ఆ హామీల్లో ఒక్కటీ అమలు చేయలేదు''.''రైతు డిక్లరేషన్ అనేది బోగస్ పత్రం. మేం రైతు సంగ్రామ సభ పెడితే.. కాంగ్రెస్ నేతలు రైతు మేళా పెట్టారు. వారు పెట్టింది రైతు మేళా కాదు.. దగా మేళా. చెడ్డీ గ్యాంగ్లకంటే.. కాంగ్రెస్ గ్యాంగ్ డేంజర్. కేసీఆర్ సభ పెట్టినప్పుడు మాత్రమే రైతు బంధు డబ్బులు వేస్తున్నారు. రైతు బంధు తీసేసి.. రాహుల్ బంధు పేరు పెట్టారు. రైతులకు ఇవ్వాల్సిన డబ్బులను రాహుల్గాంధీకి కప్పం కడుతున్నారు. రేవంత్ రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు.. రెన్యువల్ సీఎం. ప్రతి నెలా కప్పం కట్టి.. తన పదవిని రెన్యువల్ చేసుకుంటున్నారు. ఎ. రేవంత్రెడ్డి అంటే.. ఎగవేతల రేవంత్రెడ్డి. ఏ ఊరికైనా వెళ్దాం.. పూర్తి రుణమాఫీ జరిగిందని రైతులు చెబితే రాజీనామా చేస్తా. నా ఛాలెంజ్ను రేవంత్రెడ్డి స్వీకరిస్తారా..? మంత్రి తుమ్మల స్వీకరిస్తారా..?'' అని కేటీఆర్ సవాల్ విసిరారు.

తుమ్మిడి హెట్టి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలి

సీపీఐ నేత చాడ వెంకట్ రెడ్డి

విశ్వంభర, తెలంగాణ బ్యూరో: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పేరుతో నిర్మిస్తున్న తుమ్మిడి హెట్టి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీపీఐ సీనియర్ నేత చాడ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రం నుండి కేంద్ర మంత్రులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ కృషిచేయాలని కోరారు. ప్రాణహిత నది కలిసే తుమ్మిడి హెట్టి వద్ద రిజర్వాయర్ నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, హర్షించదగ్గ విషయమని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో తుమ్మిడి హెట్టి వద్ద రిజర్వాయర్ నిర్మాణం చేపట్టకపోవడం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక అడుగు ముందుకేసి ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రత్యేక తెలంగాణ నినాదంలో సాగునీటి ప్రాజెక్టులు కూడా ఒక నినాదం అని, ఆనాడే ప్రాణహిత నదిపై తుమ్మిడి పెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించాలని కేసీఆర్ ప్రభుత్వంలో సీపీఐ అనేక ఉద్యమాలు చేశాయని వారు గుర్తు చేశారు. తుమ్మిడి పెట్టి వద్ద రిజర్వాయర్ నిర్మించడం వలన దగా పడిన అదిలాబాద్ కు రెండు లక్షల ఎకరాలకు నీరు అందించవచ్చని చాడ తెలిపారు. తెలంగాణకు సాగునీటి కొరత తీరాలంటే ఎత్తిపోతలే శరణ్యమని చీఫ్ ఇంజనీర్ గా ఉన్న శివరామకృష్ణ ఆనాటి ప్రస్తావించారని అన్నారు. జలయజ్ఞంలో భాగంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రాణహిత కలిసే తుమ్మిడి హెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించాలని శంకుస్థాపన చేయడంతోపాటు టెండర్లు పిలిచారని గుర్తుచేశారు. భూ సేకరణ కాలయాపన జరగడం, రాజశేఖర్ రెడ్డి హఠాత్ మరణం కావడంతో కొంత వాయిదా పడిందని తెలిపారు. తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ముఖ్యమంత్రి కేసీఆర్ కావడం ఆయన ఆ ప్రాజెక్టును పట్టించుకోకుండా మేడిగడ్డ, సుందిళ్ల తదితర రిజర్వాయర్లతో కాలేశ్వరాన్ని నిర్మించారు. ఇప్పుడు అందులో భాగంగా కొన్ని పిల్లర్లు కుంగి కాలేశ్వరం సాగునీటికి ఉపయోగకరంగా లేదని, రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కుంగిన పిల్లర్లకు మరమత్తులు చేపట్టాలని చాడ అన్నారు.

రెడీ టూ సర్వ్' వృద్ధాశ్రమానికి
అండగా అర్గానో సాఫ్ట్వేర్ సంస్థ

విశ్వంభర, వనస్థలిపురం : సమాజంలో ఆదరణ కరువైన వృద్ధులకు అండగా నిలుస్తోంది ప్రముఖ సంస్థ 'అర్గానో సాఫ్ట్వేర్' కార్పొరేట్ సామాజిక బాధ్యత లో భాగంగా కేవలం వ్యాపారానికే పరిమితం కాకుండా, తమ సేవాగుణాన్ని చాటుకుంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది. వనస్థలిపురంలోని 'రెడీ టూ సర్వ్' వృద్ధాశ్రమానికి విశేష దాతృత్వాన్ని పంచుతూ, పండుటాకుల పట్ల తమకున్న సామాజిక బాధ్యతను ఘనంగా చాటుకుంటోంది.లక్షల నిధులతో వసతుల కల్పన కేవలం నెలవారీ సరుకులతోనే తమ బాధ్యత తీరిపోయిందని అనుకోకుండా, ఆశ్రమ వాసుల సౌకర్యార్థం అర్గానో సంస్థ భారీగా నిధులు వెచ్చించింది. 'రెడీ టూ సర్వ్' నిర్వాహకుల అభ్యర్థన మేరకు వెంటనే స్పందించిన యాజమాన్యం.. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ఆశ్రమంలో మౌలిక వసతులు కల్పించింది. ఎండాకాలంలో వృద్ధులు ఉక్కపోతతో ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఎయిర్ కూలర్లు, స్వచ్ఛమైన తాగునీటి కోసం అధునాతన వాటర్ డిస్పెన్సర్లను కూడా సమకూర్చింది. వృద్ధుల సౌకర్యం, ఆరోగ్యం, ఆనందం.. ఇవే మా సంస్థ సేవ కార్యక్రమాల ప్రథమ లక్ష్యం" అంటూ అర్గానో సాఫ్టవేర్ ఇండియా ఎం.డి మధుసూదన్ సెరి పేర్కొన్నారు. నిర్వాహకులు పెద్ది శంకర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేట్ సంస్థలు ఇలా సామాజిక స్పృహతో ముందుకు వస్తే, సమాజంలో నిస్సహాయ స్థితిలో ఉన్న ఎంతో మంది అభాగ్యులకు మరింత మెరుగైన సేవలు అందించగలమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

నిరుపేదల ముఖంలో చిరునవ్వు చూడడమే
గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యం

గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు

విశ్వంభర, చండూర్ : ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు 2024వ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం మంగళవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 29వ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాక వారి ముఖంలో చిరునవ్వు చూడడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని, పేదలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరి ఎక్కడ లభించదని అన్నారు.మా గాంధీజీ విద్యాసంస్థల ద్వారా తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు చాలా తక్కువ ఫీజులతో విద్యనందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, గాంధీజీ విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ పులిపాటి రాధిక, చిలుకూరి రామేశ్వరి, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంను కలిసిన ఆర్టిజన్ జేఏసీ నేతలు

విశ్వంభర, తెలంగాణ బ్యూరో : తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీవీఏఈ జేఏసీ) రాష్ట్ర నాయకత్వం బుధవారం ప్రజా భవన్లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి సమ్మె విరమణ అనంతరం చోటుచేసుకుంటున్న పరిణామాలను వివరించింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పాల్గొన్నారు. టీవీఏఈ జేఏసీ నాయకులు విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిసన్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, సమ్మె అనంతరం పరిస్థితులు, పెండింగ్ డిమాండ్లపై ఉప ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన భట్టి విక్రమార్క ట్రాన్స్కో, జెన్కో, టీజీఎన్పీడీసీఎల్, టీజీఎన్పీడీసీఎల్ సంస్థల చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్లతో టీవీఏఈ జేఏసీ నాయకుల సమావేశాన్ని గురు లేదా శుక్ర వారాల్లో నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు జేఏసీ నాయకులు తెలిపారు. సమ్మె విరమణ అనంతరం సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంపై టీవీఏఈ జేఏసీ రాష్ట్ర నాయకత్వం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపింది. విద్యుత్ కార్మికుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేయడం పట్ల ఉద్యోగుల్లో ఆశాభావం వ్యక్తమవుతోంది.

ఐడీఏ బొల్లారం ప్రారిశ్రామిక వాడలో అగ్ని ప్రమాదం

విశ్వంభర, జిన్నారం: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఐడీఏ బొల్లారం పారిశ్రామిక వాడలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్లోకెమ్ పరిశ్రమలో మంటలు చెలరేగాయి. పరిశ్రమలోని ఒక బ్లాకులో మంటలు అంటుకుని దట్టమైన పొగలు వ్యాపించాయి. వెంటనే అప్రమత్తమైన పరిశ్రమ నిర్వాహకులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. సుమారు గంట పాటు శ్రమించి పూర్తిగా ప్రమాదాన్ని అదుపులోకి తెచ్చినట్లు ఐడీఏ బొల్లారం ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని వివరించారు.

తోల్కట్ట ప్రభుత్వ భూములపై భారీ కుంభకోణం..!

- ఎకరానికి కోట్లు దోచుకున్న దళారులు
- కలెక్టర్ విచారణకు డిమాండ్

విశ్వంభర, మొయినాబాద్ : చేవెళ్ల నియోజకవర్గం లేబర్ సెల్ (INTUC) ప్రధాన కార్యదర్శి భానూరి శివశంకర్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. తోల్కట్ట గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూములు గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో భారీగా కుంభకోణానికి గురయ్యాయని ఆయన వెల్లడించారు. పేద ప్రజల వద్ద నుండి ఎకరానికి రూ.5 నుండి 6 లక్షలకే కొనుగోలు చేసిన భూములను, దళారులు అక్రమ పద్ధతుల్లో పట్టాలుగా మార్చించి, కంపెనీల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించి, లేఅవుట్లు, ఫామ్ హౌసులు, పామ్ ల్యాండ్లుగా మార్చి ఎకరానికి రూ.3 కోట్ల వరకు విక్రయించినట్లు ఆరోపించారు.

ప్రత్యేకంగా సర్వే నెంబర్ 107లో ఉన్న 12 ఎకరాల 16 గుంటల భూమిపై పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని తెలిపారు. ఇందులో 4 ఎకరాల 4.39 గుంటల భూమిని భవాని డ్రీమ్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్ వంగ ప్రణీత రెడ్డి పేరుతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు పేర్కొన్నారు. అసలైన పట్టాదారులను మోసం చేసి, తెల్ల కాగితాలపై అగ్రిమెంట్లు తీసుకుని, నో అబ్జెక్షన్ పత్రాలు చేర్చి భూములను దోచుకున్నారని వివరించారు.

పాత రికార్డుల ప్రకారం 1954 నుండి ఈ భూమి మహబూబ్ సాబ్ పేరిట లావాణి ఖాతాగా ఉండగా, అనంతరం ఎలాంటి సరైన ప్రక్రియ లేకుండా ఇతరుల పేర్లకు మార్పులు జరిగాయని తెలిపారు. 2023లో పాస్బుక్ నెంబర్ T05180140083, డాక్యుమెంట్ నెంబర్ 3979/2023 ద్వారా కంపెనీకి రిజిస్ట్రేషన్ జరిగినట్లు వివరించారు.

ఈ అక్రమాలపై ఇప్పటికే రంగారెడ్డి జిల్లా కలెక్టర్, చేవెళ్ల ఆర్డీవో, మొయినాబాద్ తహసీల్దార్కు పలుమార్లు ఫిర్యాదులు చేసినట్లు చెప్పారు. కొంత మేరకు మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్ కుమార్ చర్యలు తీసుకుని కొన్ని నిర్మాణాలను కూల్చివేసినప్పటికీ, కబ్జాదారులు కోర్టుల్లో కేసులు వేసి అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు.

ప్రభుత్వ భూముల కబ్జాలపై పోరాడుతున్న గ్రామస్తులపై, తనపై, అలాగే ఈ విషయాలను వెలుగులోకి తీసుకొచ్చిన పత్రికా ప్రతినిధులపై కూడా కేసులు నమోదు చేయడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఈ భూములను 1977 పోటీ చట్టం ప్రకారం తిరిగి స్వాధీనం చేసుకుని గ్రామ అభివృద్ధికి వినియోగించాలనీ లేదా అసలు బాధితులకు తిరిగి అప్పగించాలనీ డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.

విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

విశ్వంభర, నాగోల్ : మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఆర్టీసీ సూపర్వైజర్ కాలనీలో శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తి భావంతో నిర్వహించే ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. దేవాలయ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి గారు, హయత్నగర్ డివిజన్ భారాస పార్టీ అధ్యక్షులు చెన్నగోని శ్రీధర్ గౌడ్ , భాస్కర్ సాగర్ , దేవాలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.